# ఇండియన్ ఎకానమీ

## జనాభా

★ జనాభా సిద్ధాంతంలో మూడో దశలో జననాలు, మరణాలు ఏవిధంగా ఉంటాయి?

**జ:** జననాలు, మరణాలు తగ్గుతాయి.

★ మూడో దశలో ఆర్థిక వ్యవస్థ ఏ రంగంపై ఆధారపడుతుంది?

**జ:** పారిశ్రామిక రంగం ఆ తర్వాత సేవారంగం

★ మొదటి దశలో జననాల పెరుగుదలకు కారణాలు?

**జ:** బాల్య వివాహాలు, నిరక్షరాస్యత, మూఢ నమ్మకాలు, కట్టుబాట్లు

★ మొదటి దశలో మరణాలు ఎక్కువగా ఉండటానికి కారణాలు?

**జ:** పౌష్టికాహార లోపం, ఆరోగ్య సౌకర్యాల కొరత, అపరిశుభ్రత, ప్రాణాంతక వ్యాధులు, శిశు మరణాలు

★ జనాభా పరిణామ సిద్ధాంతం రెండో దశలో జననాల పెరుగుదలకు కారణాలు?

**జ:** సాంఘిక స్థితి, ఆచార వ్యవహారాలు, మూఢ నమ్మకాలు, నిరక్షరాస్యత, ఆలోచనల్లో మార్పు రాకపోవడం

★ జనాభా పరిణామ సిద్ధాంతం రెండో దశలో మరణాల రేటు తగ్గుదలకు కారణం?

**జ:** పౌష్టికాహార లభ్యత, రవాణా వసతులు, వైద్య సదుపాయాలు పెరగడం, అంటువ్యాధుల నిర్మూలన

★ రెండో దశలో జనాభా విస్ఫోటనానికి కారణం?

**జ:** జననాల కంటే మరణాల రేటు తక్కువగా ఉండటం

★ భారతదేశ ఆర్థికాభివృద్ధి ఏ దశలో పయనిస్తుంది?

**జ:** రెండో దశ

★ మూడో దశలో జననాల రేటు తగ్గడానికి కారణాలు?

**జ:** జీవన ప్రమాణ స్థాయి, అక్షరాస్యత, వలసలు, స్త్రీ సాధికారత, చిన్న కుటుంబాలకు ప్రాధాన్యం పెరగడం

★ మూడో దశలో మరణాల రేటు తగ్గడానికి కారణాలు?

**జ:** అంటు రోగాల నిర్మూలన, వైద్య సదుపాయాలు అందరికీ అందుబాటులో ఉండటం

★ జనాభా పెరుగుదలకు కారణాలు?

**జ:** తక్కువ మరణాలు, అధిక జననాల రేటు

★ మరణాల రేటు తగ్గడానికి కారణాలు?

**జ:** అంటు వ్యాధుల నిర్మూలన, వైద్య రంగాల వృద్ధి, శిశు మరణాల తగ్గుదల

★ అధిక జననాల రేటుకు కారణాలు?

**జ:** పేదరికం, వ్యవసాయ ప్రాధాన్యం, బాల్య వివాహాలు, సార్వత్రిక వివాహాలు, మత కారణాలు, బహు భార్యత్వం

★ జనాభా పెరుగుదల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు?

**జ:** వ్యవసాయ పారిశ్రామిక అభివృద్ధి, అక్షరాస్యత పెరుగుదల, పేదరిక నిర్మూలన, కనీస వివాహ వయసు పెంచడం, కుటుంబ నియంత్రణ

★ జన సాంద్రత అంటే?

జ: 1 చ.కి.మీ. భూభాగంలో నివసించే జనాభా

★ స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

జ: ప్రతి వెయ్యి మంది పురుషులకు ఉన్న స్త్రీల సంఖ్య

★ జనాభా సగటు జీవన కాలాన్ని తెలిపేది?

జ: ఆయుర్దాయం

★ ప్రతి 1000 మంది సజీవ జననాలకు ఒక సంవత్సరంలో మరణించే పిల్లల సంఖ్యను తెలిపేది?

జ: శిశు మరణాల రేటు

★ ప్రసూతి మరణాల రేటు ఎంతకు లెక్కిస్తారు?

జ: లక్ష

★ ప్రసూతి మరణాలు అంటే?

జ: ప్రతి లక్ష సజీవ జననాలకు ప్రసవ సమయంలో మరణించే తల్లుల సంఖ్య

★ సంతానోత్పత్తి రేటు అంటే?

జ: స్త్రీ సగటున ప్రసవించే పిల్లల సంఖ్య

## 2011 జనగణన

★ భారత్‌లో ఎస్సీ జనాభా శాతం?

జ: 16.6%

★ ఎస్సీలు అధికంగా ఉన్న రాష్ట్రాలు?

జ: ఉత్తర్ ప్రదేశ్ (4.14 కోట్లు), పశ్చిమ్ బంగ (2.14 కోట్లు)

★ ఎస్సీలు తక్కువగా ఉన్న రాష్ట్రాలు?

జ: మిజోరాం (1218), మేఘాలయ (17355)

★ ఎస్సీలు అధికంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు ఏవి?

జ: చండీగఢ్ (1.99 లక్షలు), పుదుచ్చేరి (1.96 లక్షలు)

★ ఎస్సీలు అల్పంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతం?

జ: దమణ్ (6124)

★ అధిక ఎస్సీ జనాభా శాతం ఉన్న రాష్ట్రాలు?

జ: పంజాబ్ (35.9%), హిమాచల్ ప్రదేశ్ (25.2%)

★ అల్ప ఎస్సీ జనాభా శాతం ఉన్న రాష్ట్రాలు?

జ: మిజోరాం (0.1%), మేఘాలయ (0.6%)

★ అధిక ఎస్సీ జనాభా శాతం ఉన్న కేంద్ర పాలిత ప్రాంతం?

జ: చండీగఢ్ (18.9%)

★ అల్ప ఎస్సీ జనాభా శాతం ఉన్న కేంద్రపాలిత ప్రాంతం?

జ: దాద్రానగర్ (1.8%)

★ దేశంలో ఎస్సీలు లేని రాష్ట్రాలు?

జ: నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్

★ దేశంలో ఎస్సీలు లేని కేంద్రపాలిత ప్రాంతాలు ఏవి?

జ: లక్షదీవులు, అండమాన్

★ భారత్‌లో ఎస్టీ జన సంఖ్య ఎంత?

జ: 10.43 కోట్లు

★ ఎస్టీ జనాభా అధికంగా ఉన్న రాష్ట్రాలు?

జ: మధ్యప్రదేశ్ (1.53 కోట్లు), మహారాష్ట్ర (1.05 కోట్లు)

★ ఎస్టీ జనాభా తక్కువగా ఉన్న రాష్ట్రం ఏది?

జ: గోవా (1.49 కోట్లు)

★ ఎస్టీ జనాభా అధికంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతం?

జ: దాద్రానగర్

★ ఎస్టీలు అల్పంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతం?

జ: దమణ్ (15763)

★ ఎస్టీ జనాభా శాతం అధికంగా ఉన్న రాష్ట్రం, కేంద్రపాలిత ప్రాంతం?

జ: మిజోరాం (94.4%), లక్షదీవులు (94.8%)

★ ఎస్టీ జనాభా శాతం తక్కువగా ఉన్న రాష్ట్రం ఏది?

జ: ఉత్తర్ ప్రదేశ్ (0.6%)

★ ఎస్టీలు లేని రాష్ట్రాలు?

జ: పంజాబ్, హరియాణా

★ ఎస్టీలు లేని కేంద్రపాలిత ప్రాంతాలు?

జ: చండీగఢ్, దిల్లీ, పుదుచ్చేరి

★ 2011 జనగణన ప్రకారం జనాభాలో పురుషుల శాతం?

జ: 51.47%

★ దేశ జనాభాలో స్త్రీల శాతం?

జ: 48.5%

★ దేశంలో 1951లో పట్టణ జనాభా ఎంత?

జ: 17.3%

★ దేశంలో 2011లో పట్టణ జనాభా ఎంత?

జ: 31.2%

★ పట్టణ జనాభా అధికంగా ఉన్న రాష్ట్రాలు?

జ: దిల్లీ (97.5), గోవా (62.2%), మిజోరాం (52.1%)

www.eenadupratibha.net

★ దేశంలో అతి తక్కువ స్త్రీ, పురుష నిష్పత్తి ఉన్న జిల్లా?

జ: దమణ్ (533)

★ దేశంలో అధిక స్త్రీ, పురుష నిష్పత్తి ఉన్న జిల్లా?

జ: మహే (పుదుచ్చేరి) -1176

★ భారత్‌లో అక్షరాస్యుల సంఖ్య?

జ: 76.35 కోట్లు

★ దేశంలో గ్రామీణ జనాభా శాతం?

జ: 68.8%

★ దేశంలో అక్షరాస్యత శాతం?

జ: 73%

★ దేశంలో పురుషుల అక్షరాస్యత శాతం?

జ: 80.9%

★ దేశంలో స్త్రీ అక్షరాస్యత శాతం?

జ: 64.6%

★ దేశంలో పురుష అక్షరాస్యుల సంఖ్య?

జ: 43.4 కోట్లు

★ దేశంలో స్త్రీ అక్షరాస్యుల సంఖ్య?

జ: 32.8 కోట్లు

★ దేశంలోని గ్రామాల్లో ఎస్సీల శాతం?

జ: 18.5%

★ దేశంలోని పట్టణాల్లో ఎస్సీల శాతం?

జ: 12.6%

★ దేశంలోని గ్రామాల్లో ఎస్టీల శాతం?

జ: 11.6%

★ దేశంలోని పట్టణాల్లో ఎస్టీల శాతం?

జ: 2.8%

**రచయిత: దాసరి రాజేందర్**

www.eenadupratibha.net
www.eenadupratibha.net